హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు**:
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . . 1
2. దేవుడు సృష్టి కార్యమును పూర్తి చేయుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2:   దేవుడు సృష్టి కార్యమును పూర్తి చేయుట

**ఆదికాండము 2:1-3,8-15, నిర్గమకాండము 20:8-11, యెషయా 58:13-14, లూకా 6:15**

**ఉద్దేశము/లక్ష్యము**: ఆరు దినములలో సృష్టిని సంపూర్తి చేసిన దేవుడు ఏడవ దినమున విశ్రాంతి తీసికొనవలెనని మాదిరి చూపించారు అని బోధించుట.

**ముఖ్యాంశము**: మీ ఇంటిలో మీరు మొక్కలను పెంచుతున్నారా ? పూల తోట లేదా కూరగాయ మొక్కలను చాలా మంది ఇళ్లల్లో పెంచుతూ ఉంటారు. చిన్న చిన్న విత్తనాలు భూమిలో చల్లి వాటికి నీళ్లు పోసి ఎరువులు వేసి వాటిని జాగ్రత్తగా పెంచుతారు. దేవుడు ప్రతి విత్తనములో జీవమును ఉంచి అవి రకరకాల చెట్లు అగునట్లు చేసాడు. మీ తోటలో ఉన్న మొక్కలను లేదా చెట్లను జాగ్రత్తగా గమనించండి. దేవుని సృష్టి ఎంత అద్భుతమైనదో అర్థమవుతుంది. ఈరోజు ప్రపంచములోనే అందమైన తోట గురించి మనము చూద్దాము.

**అందమైన గృహము**: దేవుడు చక్కటి నివాసాన్ని ఆదాము హవ్వల కొరకు తయారు చేశాడు అని మనము చూశాము. ఆదాముకు సాటి అయిన సహాయముగా దేవుడు హవ్వను ఇచ్చాడు. వారిరువురు ఉండే అందమైన స్థలము ఏదెను తోట (2:8). ఆ తోట ఎంతో అందమైనది. అందమైన చెట్లతో నిండి ఉండేది. ఆ తోటలో నది ప్రవహిస్తూ ఉండేది. దాని వలన ఏదెను తోట ఎప్పుడూ పచ్చగా ఉండేది (2:10). ఆ నది నాలుగు పాయలుగా చీలిపోయి నాలుగు దిక్కుల వైపు ప్రవహిస్తూ ఉండేది. ఆ దృశ్యం ఆదాము హవ్వలకు ఎంత ఆహ్లాదకరంగా ఉండేదో ఊహించండి. ఆ నదిలో చేపలు ఈదడం, చెట్ల మీద పక్షులు పాటలు పాడడం, అందమైన సీతాకోక చిలుకలు పూల మీద వ్రాలడం , జంతువులు తిరగడం, ఇవన్నీ చూస్తూ వారిద్దరూ ఎంతో సంతోషంతో నిండిపోయి ఉండవచ్చు. జంతువులను చూసి భయపడనక్కరలేదు, ఏనుగు సింహంతో కలిసి ఆడుకోవచ్చు. ఆ జంతువులలో ఎటువంటి క్రూరత్వము లేదు. దేవుడు ఆ తోటలో ఉంచిన పండ్లు తింటూ వారు ఆనందంగా ఉన్నారు.

దేవుడు ఆదాముకు కొన్ని పనులు అప్పగించాడు. ఏదెను తోటను కాపాడడం, అక్కడ ఉన్న జంతువులను పరిపాలించడం అనే రెండు పనులు అప్పగించాడు. ఆ తోటలో ఉన్న చెట్లను మొక్కలను కూడా సేద్య పరచాలి. అప్పుడు వాటిలో ఎటువంటి కలుపు మొక్కలు ఉండేవి కాదు, పురుగులు కూడా వచ్చి పండ్లను పాడు చేసేవి కావు. అక్కడ అంతవరకూ ఏదీ మరణించలేదు. ఆదాము హవ్వలకు బాధ కలిగించే విషయాలు అక్కడ ఏమీ లేవు. తనకు దేవుడు ఇచ్చిన పనిని బట్టి ఆదాము ఎంతో సంతోషించి ఉంటాడు. వారికి ఆకలి అయినప్పుడు దేవుడు ఆ తోటలో ఉంచిన పండ్లు కూరగాయలు తినవచ్చు (2:9). జంతువులను చంపి తినమని దేవుడు అప్పటికి ఆదాముకు చెప్పలేదు. పిల్లలను కని భూమిని నింపమని దేవుడు వారికి చెప్పాడు. దేవుడు అన్ని విషయాలను గురించి ఎంతో జాగ్రత్తగా ఆలోచించి వారికి అన్నీ సమకూర్చాడు. దేవుడు అంతకంటే ఎక్కువ వారికి ఏమి చేయగలడు ?

**దేవునితో సహవాసము, స్నేహము**: ప్రతిరోజు ఆదాము హవ్వలకు ఒక మంచి సమయం ఉండేది. అది సాయంకాల సమయం. సూర్యుడు అస్తమించిన తరువాత చల్లటి సాయంకాల సమయములో వారితో మాట్లాడడానికి ఒక ప్రత్యేకమైన అతిథి వచ్చేవాడు. ఆయన వారిక సృష్టికర్త అయిన దేవుడు (3:8). దేవుడి పట్ల ప్రేమతో వారి హృదయాలు నిండి ఉండేది. దేవుడు వారిని తయారు చేసి వారు ఉండటానికి అందమైన స్థలాన్ని కూడా నిర్మించాడు. దేవుడు శక్తి మంతుడు జ్ఞానవంతుడు పరిపూర్ణుడు అని వారికి తెలుసు. ఆయన నిరంతరం ఉన్నవాడని తమను ఎంతో ప్రేమించేవాడు అని వారు అర్థం చేసుకున్నారు. అటువంటి దేవుడు తమతో ప్రతిదినం మాట్లాడటం వారికి గొప్ప అద్భుతంగా ఉండేది. వారు ఎల్లప్పుడూ దేవుని స్తుతిస్తూ కృతజ్ఞతలు చెప్తూ ఉండవచ్చు. ప్రేమతో సంతోషంతో వారి హృదయాలు నిండిపోయి ఉండవచ్చు.

**విశ్రాంతిదినము**: ఈ అందమైన సృష్టిని దేవుడు ఎన్ని రోజులలో చేశాడో మీకు గుర్తుందా ? ఆయన కావాలి అనుకుంటే కొన్ని నిమిషాలలోనే సృష్టిని చేసి ముగించి ఉండవచ్చు. కానీ ఆయన ఆరు దినములలో తన పని పూర్తి చేసి ఏడవ దినమున విశ్రాంతి తీసుకున్నాడు. ఆయన అలసి పోయినందువల్ల విశ్రమించలేదు, దేవుడు సర్వశక్తిమంతుడు కనుక అలసిపోడు. దేవుడు ఎప్పుడూ నిద్రపోడు అని మీకు తెలుసా? ఆయనకు నిద్ర అవసరం లేదు కూడా (కీర్తన

121:4). ఎంత అద్భుతం కదా! మనము ఆయనను అనుసరించి విశ్రాంతి తీసుకోవాలని ఆయన ఆ విధంగా చేశాడు. మనము ఆరు దినములు పనులు చేసుకుని ఏడవ దినము విశ్రాంతి తీసుకోవాలని ఆయన నిర్ణయించాడు. ఏడవ దినము ఎంతో ప్రత్యేకమైనది, ఎందుకంటే అది ప్రభువు దినము గనుక. దేవుడు ఆ దినమును ప్రత్యేకపరచి ఆశీర్వదించాడు (2:3). దేవుడు మోషేకు ఆజ్ఞాపించిన పది ఆజ్ఞలలో విశ్రాంతిదినమును ఆచరించాలని చెప్పాడు. "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించాలి" (నిర్గమకాండము 10:8) అని చెప్పాడు. మనము దేవుని ఆజ్ఞలకు లోబడాలి. ప్రభువైన యేసు భూమిపై ఉన్న దినములలో ప్రభు దినమును తప్పక ఆచరించేవాడు (లూకా 4:16). యేసు పునరుత్థానుడు అయిన తరువాత ఆదివారము ప్రభువు దినము గా ఏర్పాటు చేయబడింది. అప్పటి నుండి క్రైస్తవులు ప్రతి ఆదివారము సంఘములో కూడుకొని దేవుని గూర్చి తెలుసుకొని ప్రార్థించి కీర్తనలు పాడి సహవాసం కలిగి సంతోషిస్తున్నారు.

సందేశము దేవుడు చూపిన మాదిరిని మనము అనుసరించాలి. దేవుడే మనలను చేశాడు గనుక మనకు ఏది మంచిది అనేది ఆయనకు బాగా తెలుసు. ఒకరోజు విశ్రాంతి మనకు అవసరము అని దేవునికి తెలుసు. విశ్రాంతి లేకుండా వారమంతా పని చేస్తే మనుష్యులు అలసిపోయి, అనారోగ్యం పాలవుతారని దేవునికి తెలుసు. దేవుని మాటలు మనము వినాలి.

**సందేశము**:


**అన్వయింపు**: ఆదివారము ప్రత్యేకమైనది. ఆదివారము అంతా పడుకొని నిద్రపోవాలని దేవుని ఉద్దేశం కాదు. వారములో చేస్తున్న పనులను పక్కనపెట్టి ఆరోజు దేవునితో సమయం గడపాలి అనేది ఆయన ఆలోచన (యెషయా 58:13-14). మనము ఎలా విశ్రాంతిదినమును ఆచరించవచ్చు?

* స్నేహితులతో కలిసి బయటికి వెళ్లి రోజంతా ఆడకుండా, టి.వి చూడకుండా, సండే స్కూల్ కి వెళ్లి దేవుని విషయాలు నేర్చుకోవచ్చు (హెబ్రీ 10:25). మిగిలిన రోజులలో కూడా ఆడుకోవచ్చు కదా!
* బైబిల్ చదివి ప్రార్థన చేసుకోవచ్చు, చిన్నపిల్లల సండే స్కూల్ పాటలు గుర్తు చేసుకొని, బైబిల్ బొమ్మల పుస్తకాలు తీసుకుని రంగులు వేయవచ్చు.
* దేవునికి సంతోషం కలిగించే పనులు ఏమైనా చేయవచ్చు. పొలాల వెంట నడుస్తూ దేవుని అద్భుతమైన సృష్టిని చూసి దేవుని స్తుతించ వచ్చు. అనారోగ్యంగా ఉన్న వారి దగ్గరికి వెళ్లి సహాయపడవచ్చు. ఇంట్లో తల్లిదండ్రులకు పనులు చేసి పెట్టవచ్చు. యేసు మంచి పనులు చేస్తూ సంచరించేవాడని బైబిల్ లో వ్రాయబడి ఉంది (అ.కా. 10:38). మనము కూడా యేసు వలె ఉండుటకు ప్రయాసపడాలి.


ప్రభువైన యేసుని ప్రేమించి ఆయనకు మన హృదయములో మొదటి స్థానం ఇస్తే ఆదివారం అన్ని రోజులకంటే సంతోషంగా ఉంటుంది.

**కంఠతవాక్యము**: విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము (నిర్గమకాండము 20:8).

# దేవుడు సృష్టి కార్యమును పూర్తి చేయుట



# దేవుడు సృష్టి కార్యమును పూర్తి చేయుట



# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| త | ఏ | ఢ | ఋ | ప | శ | ఋ | య | ఏ | ఢ |
| చే | ప | లు | త | ప | మొ | క్క | లు | భి | య |
| భి | భ | ఆ | దా | ము | ర | ఘ | ఏ | శ | ఢ |
| మ | ర | ణ | ము | ఛ | ఆ | ఏ | య | ఏ | ర |
| ప | భి | ఆ | శ | ప | మాం | శ | భి | ఏ | ఢ |
| ర | శ | రీ | రం | భి | స | భి | ర | ర | ఘ |
| ఘ | ఛ | ఘ | ఆ | భి | ము | హ | ప | య | య |
| ప | ఋ | త | భి | శ | య | వ్వ | ప | శ | భి |
| ఛ | ఆ | ప | ప | ప | ర | భ | ర | ఏ | ప |
| ఋ | ఋ | భి | ఢ | త | ఏ | ఋ | ఢ | ర | త |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. ఆదాము
2. హవ్వ
3. చేపలు
4. మొక్కలు
6. శరీరం
7. మాంసము
8. మరణము